RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి - 13 సంచిక - 397 | 09 మంగళవారం జూన్ 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

# 'హైడ్రా'కు హిట్లరే స్ఫూర్తి..

## – సీఎం రేవంత్ వ్యాఖ్యలతో దుమారం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో పెను దుమారం రేపుతున్నాయి. రాష్ట్రంలో ఆక్రమణల తొలగింపు, విపత్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) వ్యవస్థకు జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ స్ఫూర్తితో పేరు పెట్టానని ఆయన స్వయంగా చెప్పడమే ఈ వివాదానికి కారణమైంది. బెంగళూరులో నిన్న జరిగిన 'ది హిందూ' హడిల్ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.

చెరువులు, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలపై హైడ్రా ఏజెన్సీ తీసుకుంటున్న కఠిన చర్యలను సమర్థించుకుంటూ రేవంత్ రెడ్డి మాట్లాడారు. "హైడ్రా అనే పదం హిట్లర్‌కు చాలా ఇష్టమైనది. ఆయన కోర్ టీమ్‌ను హైడ్రా అని పిలిచేవారు, వారు ఎవరినైనా హతమార్చగలరు. అందుకే నేను హిట్లర్ నుంచి స్ఫూర్తి పొంది దీనికి హైడ్రా అని పేరు పెట్టాను" అని ఆయన వివరించారు. అయితే, రేవంత్ రెడ్డి వాదనలో చారిత్రక నిజం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో హిట్లర్‌కు 'హైడ్రా' పేరుతో ఎలాంటి హంతక బృందం లేదని, వాస్తవానికి నాజీ జర్మనీపై బ్రిటన్ వైమానిక దళం జరిపిన బాంబు దాడి ఆపరేషన్‌కు ఆ పేరుందని చరిత్రకారులు చెబుతున్నారు.

ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఇది కాంగ్రెస్ పార్టీ 'హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వానికి' నిదర్శనమని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. దీన్ని 'తానాషాహి' (నియంతృత్వం) అని అభివర్ణించారు. గతంలో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని గుర్తుచేస్తూ, ఇది కాంగ్రెస్ నైజమని విమర్శించారు. అటు బీఆర్ఎస్ పార్టీ కూడా రేవంత్ వ్యాఖ్యలను ఖండించింది. సోషల్ మీడియాలో సైతం ఈ వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

### రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై

# కేటీఆర్ కౌంటర్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి అని, ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "మీ స్ఫూర్తి హిట్లర్! మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా! మీరు నియంతలను పూజిస్తూ, కూల్చివేతల గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు" అని కేటీఆర్ తన పోస్టులో ఘాటుగా విమర్శించారు. "మేం మీ అంత తెలివైన వాళ్లం కాదు రేవంత్! అందుకే మేం అంబేద్కర్ రాజ్యాంగం, గాంధీజీ దార్శనికత, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పాలించాం" అని పేర్కొన్నారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైడ్రా పేరు వెనుక తనకు స్ఫూర్తి హిట్లర్ అని వెల్లడించారు. హిట్లర్ కు హైడ్రా అనే టీమ్ ఉండేదని, హిట్లర్ ప్రత్యర్థుల పనిబట్టడమే ఆ టీమ్ పని అని పేర్కొన్నారు. రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది.

## తెలంగాణలో స్కూళ్లకు వేసవి సెలవులు పొడిగింపు.. కొత్త తేదీ ఇదే!

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యార్థులకు, తల్లిదండ్రులకు కీలకమైన అప్‌డేట్ ఇచ్చింది. పాఠశాలలకు ప్రకటించిన వేసవి సెలవులను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ముందుగా జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జూన్ 12న పాఠశాలలు తెరుచుకోవాల్సి ఉండగా, తాజాగా ఆ తేదీని జూన్ 15కు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే.. జూన్ 13 రెండో శనివారం, జూన్ 14 ఆదివారం కావడంతో కేవలం ఒక్క రోజు (జూన్ 12, శుక్రవారం) కోసం పాఠశాలలు తెరిచి, మళ్లీ రెండు రోజులు సెలవులు ఇవ్వడంపై గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పునఃప్రారంభ తేదీని పునఃపరిశీలించాలని ప్రభుత్వం వద్దకు పలు అభ్యర్థనలు వచ్చాయి. ఈ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, విద్యార్థుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సెలవులను పొడిగించడమే సరైనదని భావించింది. దీనితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు జూన్ 15వ తేదీ సోమవారం నుంచి తిరిగి ప్రారంభం కానున్నాయని విద్యాశాఖ స్పష్టం చేసింది.

## మరో రెండుమూడు రోజుల్లో తెలంగాణలోకి 'నైరుతి'




10-12 మధ్య రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల ప్రవేశం

అరేబియా, బంగాళాఖాతాల్లో రెండు తుపాను ఆవర్తనాల ప్రభావం

4న ఆలస్యంగా కేరళను తాకిన రుతుపవనాలు

ఈ సీజన్‌లో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం?

## రేవంత్ రెడ్డికి కూడా అదే గతి పడుతుంది : కిషన్ రెడ్డి



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పట్టిన గతే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అబద్ధపు హామీలు, అసమర్థ పాలనతో ప్రజాగ్రహానికి గురై ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో నడుస్తూ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో అధికారం మారినా ప్రజల ఆకాంక్షలు మాత్రం నెరవేరడం లేదని విమర్శించారు. అడ్డగోలు హామీలు, నమ్మకద్రోహంతో క్షేత్రస్థాయి సమస్యలను గాలికొదిలేశారని మండిపడ్డారు. సొంత దేశంలో జరుగుతున్న అభివృద్ధిపై విమర్శలు చేస్తూ, విదేశాలపై వ్యామోహం చూపించడం ఇద్దరు ముఖ్యమంత్రుల్లోనూ చూశామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా విదేశీ భాషలో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి కూడా కేసీఆర్ కు పట్టిన గతే పడుతుందని కిషన్ రెడ్డి హెచ్చరించారు. చేతగాని పాలన అందిస్తున్న నేతల గ్రాఫ్ పాతాళానికి పడిపోవడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు.

### ఫడ్నవీస్ అపాయింట్‌మెంట్‌పై

## రేవంత్ అబద్ధం చెబుతున్నారు : బీజేపీ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి కూడా అసత్య ప్రచారాలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా ఆరోపించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసేందుకు ప్రయత్నించానని రేవంత్ రెడ్డి చెప్పడం పూర్తిగా అవాస్తవమని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడుతూ, ఫడ్నవీస్‌తో భేటీ కోసం రేవంత్ రెడ్డి ఎలాంటి అపాయింట్‌మెంట్ కోరలేదని, ఈ విషయాన్ని ఫడ్నవీస్ కార్యాలయమే స్పష్టం చేసిందని తెలిపారు. నెల రోజుల క్రితం ఒక మంత్రి (ఉత్తమ్) అపాయింట్‌మెంట్ కోరారని, కానీ ఇప్పుడు ముఖ్యమంత్రే స్వయంగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర, దక్షిణ భారతదేశం మధ్య విభజన రాజకీయాలకు పాల్పడుతోందని రాంచందర్ రావు విమర్శించారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ సాధిస్తున్న పురోగతిని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతోందని ఆయన వ్యాఖ్యానించారు. అభివృద్ధి పథకాలను కాంగ్రెస్ నేతలు స్వప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మూసీ నది ప్రక్షాళన, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి అంశాలను కూడా ఆయన ప్రస్తావించారు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే బాధితులకు పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య రాజకీయ పోరు తీవ్రతరమైన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

### కిషన్ రెడ్డి సంగతి జూన్ 15 తర్వాత తేలుస్తా..

# బరాబర్ జవాబిస్తా

## : సీఎం రేవంత్ రెడ్డి



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కిషన్ రెడ్డి అడుగడుగునా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. జూన్ 15వ తేదీ తర్వాత ఆయన సంగతి బరాబర్‌గా తేలుస్తానని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉప్పల్‌లో రూ.1600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణ ప్రజలతో గోక్కున్నవాడు ఎవరూ బాగుపడలేదు" అంటూ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ నది ప్రక్షాళన, రీజనల్ రింగ్ రోడ్డు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి కాళ్లల్లో కట్టెలు పెట్టి ఆపుతున్నారని ఆయన ఆరోపించారు. "రీజనల్ రింగ్ రోడ్డు అనుమతుల కోసం నేను యాభై సార్లు ఢిల్లీకి వెళ్లాను, ప్రధానిని కలిశాను. దీనిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కిషన్ రెడ్డికి లేదా? హైదరాబాద్ ప్రజలు ఆయనకు ఓట్లు వేయలేదా?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అన్ని అనుమతులు వచ్చాక మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని, మూసీ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, మిగిలిన 25 లక్షల టన్నులను కేంద్రంతో కొనిపించే బాధ్యత కిషన్ రెడ్డికి లేదా అని నిలదీశారు. బీజేపీలో ఉంటూనే చీకట్లో ఇతరులతో కిషన్ రెడ్డి సహకారం తీసుకుంటున్నారని, గతంలో కుమ్మక్కు రాజకీయాలు చేసినందుకే ప్రజలు ఓడించారని గుర్తుచేశారు. అభివృద్ధి విషయంలో తాను రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని సీఎం స్పష్టం చేశారు. "నిజంగా నేను రాజకీయం చేస్తే, బీఆర్ఎస్ నేత బండారు లక్ష్మారెడ్డి తండ్రిగారైన బండారు రాజిరెడ్డి పేరును ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు పెట్టేవాడిని కాదు. ఈ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తించాం" అని తెలిపారు. అభివృద్ధి కోసం కలిసి వస్తే ఎల్బీ స్టేడియంలో కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతామని, కానీ ఆయన సహకరించడం లేదని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం వల్లే తాను ఈరోజు ముఖ్యమంత్రిగా ఉన్నానని, కొడంగల్‌లో ఓడిపోయిన తనను ఇక్కడి ప్రజలే ఆశీర్వదించి గెలిపించారని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. మల్కాజిగిరిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని, అందులో భాగంగానే పరిపాలన సౌలభ్యం కోసం మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. మూసీ ప్రక్షాళన రెండో దశను నాగోల్ నుంచి గౌరెల్లి వరకు చేపడతామని, వంద రోజుల్లో కార్యాచరణ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలు చేద్దామని, ఇప్పుడు నగరాభివృద్ధికి అందరూ కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## కేంద్ర ప్రభుత్వం బీజేపీ పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తాగించాలి

### కలవేన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

హైదరాబాద్ ఎస్టేట్ 08జూన్

మంచిర్యాల జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గం మరియు మండల మున్సిపాలిటీ కార్యదర్శుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి, పెట్రోల్ డీజిల్ వాణిజ్య గ్యాస్ గృహ అవసరాల కోసం ఉపయోగించే గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం వలన ఈరోజు సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడింది వాటి ధరలు పెరగడం వలన నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి, ధరలను వెంటనే నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా చేయాలని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల పండించిన వడ్లను, మక్కలను, వెంటనే కొనుగోలు చేసి వారికి భరోసాగా నిలవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలను కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయడానికి జాతీయ పార్టీ పిలుపుమేరకు ఆగస్టు 6 వ తేదీ నుండి 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పాదయాత్రలను నిర్వహించడం జరుగుతుంది. పార్టీని ప్రజాసంఘాలను బలోపేతం చేయడానికి పట్టణ మండల స్థాయి సమావేశాలు నిర్వహించుకొని, ఈనెల 28 29, 30 తేదీలలో మూడు రోజుల పాటు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది.



జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా వారు పార్టీ శ్రేణులను కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాస్, జోగుల మల్లయ్య, రేగుంట చంద్రశేఖర్, మిట్టపల్లి శ్రీనివాస్, లింగం రవి, రేగుంట చంద్రకళ, దేవి పోచన్న, బొంతల లక్ష్మీనారాయణ, కొండు బానేష్, నేన్నేల సమ్మయ్య, ఆడెపు రాజమౌళి, కామెర దుర్గారాజ్, తదితరులు పాల్గొన్నారు

## చీకటి చిరంజీవి కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం అందించిన జనతా ట్రస్ట్ సభ్యులు

హైద్రాబాద్ ఎస్టేట్ న్యూస్ /వరంగల్ ప్రతినిధి :





చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన మధ్యతరగతి కుటుంబంలో జీవనం కొనసాగిస్తున్న చీకటి చిరంజీవి గారి చిన్న కుమారుడు సాయికి హైదరాబాద్ అపోల ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ జరిగి ,కాలు మరియు చెయ్యి సమస్యతో చికిత్స పొందుతూ ,హాస్పిటల్ ఖర్చులకు ఇబ్బంది పడుతున్నా విషయం ఆ గ్రామ యువకులు జనతా ట్రస్ట్ చైర్మన్ డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కి తెలియజేయగా వారు మరియు జనతా ట్రస్ట్ సభ్యులు కలిసి హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి,వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరి ,20,000/ రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు .

ఈ కార్యక్రమంలో దుంకదువ్వ రంజిత్,జూలూరి మనీష్,కొంకిస విఘ్నేష్,బక్కతట్ల రవీందర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఫ్యూచర్ సిటీలో సీఎం పర్యటన విజయవంతానికి మహేశ్వరం కాంగ్రెస్ నేతల కార్యాచరణ

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 8

ఈ నెల 10వ తేదీన ఫ్యూచర్ సిటీలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డెవలప్మెంట్ అథారిటీ,స్కిల్ యూనివర్సిటీల ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం కొత్తపేటలోని పాపడం బ్లూ హోటల్లో నిర్వహించారు.రామకృష్ణపురం,ఎన్టీఆర్ నగర్,సరూర్‌నగర్,డాక్టర్స్ కాలనీ డివిజన్ల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సభ అధ్యక్షులు పూన్న గణేష్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి,టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని మహేందర్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు.ఫ్యూచర్ సిటీలో జరుగనున్న





ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని వారు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో కమిటీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్,గణేష్ నేత,ఎం సి డైరెక్టర్ బండి మధుసూదన్ రావు,ధనరాజ్ గౌడ్,చిక్కుల్ల శివప్రసాద్,సురేష్,తలాటి రమేష్ నేత,ముప్పిడి లింగస్వామి గౌడ్,దయాకర్ రెడ్డి,రామకృష్ణ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్,యాదవ రెడ్డి,రాజు నాయక్, పగడాల ఎల్లయ్య,గుల్షన్,శ్రీనివాస్,శ్రీనివాస్,యూనుస్ దుబ్బాక శేఖర్,అంజి రెడ్డి,జ్ఞానేశ్వర్ యాదవ్,శేఖర్ ముదిరాజ్,పగడాల శ్రీశైలం,అల్లేటి కిరణ్, మొహమ్మద్,జంగారెడ్డి రెడ్డి,కిషోర్,సుదర్శన్,రమేష్ గౌడ్,జగన్నాథం,భాస్కర్,షఫీ,పాష,రంజిత్, రేణుక,అరుణ,సుజాత రెడ్డి,సంగీత, మాధవి మమత,లావణ్య,రామ పలువురు డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండల కార్యవర్గ సమావేశం

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి జూన్ 07:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు (తెల్గమల్ల యాదిష్) ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దలు అందెల శ్రీరాములు యాదవ్ మరియు బొక్క నర్సింహారెడ్డి, మాట్లాడుతూ పార్టీ బలోపేతం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల ప్రచారం, గ్రామ స్థాయిలో పార్టీ విస్తరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే రాబోయే రోజుల్లో ప్రతి బూత్ స్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

యువత, మహిళలు మరియు కొత్త కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంతో పాటు సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సమస్యల మీద (రోడ్లు, కరెంటు, మంచినీరు) పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలు సంకల్పించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు తెల్గమల్ల యాదిష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ బొక్క నర్సింహారెడ్డి , కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బాస్వ పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదరి జంగయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, మాజీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాతర్ల సుదర్శన్ యాదవ్, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతు నాయక్ , ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి మునవత్ పాండు నాయక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ మాధవచారి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్ , ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్, జిల్లా దిశ అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటి మెంబర్ అంబోజి శ్రీనివాస్, మండల జనరల్ సెక్రటరీ శ్రవణ్ మరియు ఉపేందర్, సర్పంచ్ లూ, మండల కార్యవర్గ సభ్యులు, మోర్చాల అధ్యక్షులు,





బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇంచార్జీలు, పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బిజెపి మహేశ్వరం మండల్ సోషల్ మీడియా కన్వీనర్ మోతే యాదయ్య.

## జిహెచ్ఎంసి తెలంగాణ జలమండలి ఎన్నికలలో ఐఎన్టియుసి బిఆర్ఎస్ పై మొగుళ్ళ రాజిరెడ్డి ఘనవిజయం



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి జూన్ 07:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి తెలంగాణ జలమండలి ఐఎన్టియుసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపై ఘనవిజయం మొత్తం ఓటర్లు 2900 పోలైన ఓట్లు 2761 ఎం రాజిరెడ్డి తెలంగాణ జిల్లా మండలి ఎంప్లాయిస్ యూనియన్ గా 1739 ఓట్లు సాధించారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాంబాబు యాదవ్ కి , 983 ఓట్లు రాగా చల్లని ఓట్లు 39 మొత్తం మెజార్టీ 717 ఓట్ల మెజారిటీతో మొగుళ్ళ రాజిరెడ్డి ఘన విజయం సాధించారు సంజీవరెడ్డి ఆల్ ఇండియా ఐఎన్టియుసి ప్రోత్సాహం వల్ల ఈ విజయం సాధించినట్లు తెలియజేశారు ఎన్నికైన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది తెలంగాణ జనరల్ సెక్రెటరీ ఎర్రగని నాగన్న గౌడ్, మరియు తెలంగాణ ఐఎన్టిసి అడ్వైజర్ ఆర్ డి చంద్రశేఖర్, మరియు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఐలేష్ గౌడ్ మహేశ్వరం నియోజకవర్గం నడికుడ శివ డివిజన్ ప్రెసిడెంట్ కప్పల రాజు మరియు ఐఎన్టి నాయకులు పాల్గొనట్టుగా నడికుడ శివ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

## రంగారెడ్డి వైద్యారోగ్య శాఖలో మీడియా విభాగానికి కొత్త అధికారి మంజుల నియామకం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 8:-

రంగారెడ్డి జిల్లా: వైద్యారోగ్య శాఖలో జిల్లా మాస్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా విభాగానికి కొత్త అధికారిగా మంజుల బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఆమె, ఈ పదవిని నిర్వహిస్తున్న శ్రీనివాసులు నుంచి బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ సిబ్బంది నూతన అధికారికి స్వాగతం పలికారు. ప్రజారోగ్య సేవలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల ప్రచారం, జాతీయ ఆరోగ్య పథకాల వివరాల చేరవేత, మీడియాతో సమన్వయం వంటి అంశాల్లో ఈ విభాగం కీలకంగా పనిచేస్తుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ, జిల్లా వైద్యారోగ్య అధికారిణి స్వర్ణకుమారి సూచనలతో ప్రజలకు ఆరోగ్య సేవల సమాచారాన్ని మరింత సమర్థవంతంగా అందించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. తల్లి-శిశు సంక్షేమం, రోగనిరోధక టీకాల కార్యక్రమాలు, అంటువ్యాధుల నివారణ చర్యలు, ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ అధికారులు, వివిధ విభాగాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొని నూతన అధికారికి అభినందనలు తెలియజేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావేదిక.. 121 వినతులు స్వీకరణ



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 8:-

రంగారెడ్డి: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లా సమీకృత కార్యాలయాల భవనంలోని సమావేశ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి ప్రజల నుంచి అందిన వినతిపత్రాలను స్వీకరించి సంబంధిత అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అందిన అర్జీలను ఆలస్యం చేయకుండా పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులో పరిష్కరించేలా శాఖల వారీగా పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భూ సంబంధిత అంశాలకు చెందిన 27 వినతులు, ఇతర విభాగాలకు సంబంధించిన 94 అభ్యర్థనలు అందాయి. మొత్తం 121 దరఖాస్తులు నమోదయ్యాయి.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అనంతరెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృగశిర సందడి...

## ఇబ్రహీంపట్నం చేపల బజార్‌లో కొనుగోలుదారుల రద్దీ



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 8:-

రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం, సోమవారం రోజున మృగశిర కార్తీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నంలోని చేపల విక్రయ కేంద్రాలు సోమవారం సందడిగా మారాయి. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు మార్కెట్‌కు చేరుకుని చేపలను కొనుగోలు చేశారు. దీంతో ప్రధాన విక్రయ ప్రాంతాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. వివిధ రకాల చేపలు అందుబాటులో ఉండటంతో పాటు ధరలు కూడా వినియోగదారులకు అనుకూలంగా ఉండటంతో ప్రజలు ఆసక్తి చూపినట్లు వ్యాపారులు తెలిపారు. ఈ సందర్భంగా చేపల విక్రయాలు ఆశించిన దానికంటే మెరుగ్గా సాగాయని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. మృగశిర రోజున చేపలు తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుందనే విశ్వాసంతో ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ప్రజలు అధిక సంఖ్యలో కొనుగోళ్లు చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. మార్కెట్‌లో రోజు మొత్తం కొనుగోలుదారుల రాకపోకలు కొనసాగడంతో ఇబ్రహీంపట్నం చేపల వ్యాపారం ప్రత్యేక ఉత్సాహాన్ని సంతరించుకుంది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



## గొల్లూరు గ్రామసభ అనంతరం నర్సరీ తనిఖీ చేసిన ఎంపీడీఓ



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి కృష్ణ చారి జూన్ 08
మహేశ్వరం మండలంలోని గొల్లూరు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఎంపీడీఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి,ప్రజా సమస్యలు,సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామస్థులతో చర్చించారు. అనంతరం గ్రామ సర్పంచ్ తో కలిసి గ్రామంలోని నర్సరీని సందర్శించి,అక్కడ జరుగుతున్న నిర్వహణ విధానం,మొక్కల పెంపకం,అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. నర్సరీ నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచిస్తూ,గ్రామ హరితాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. గ్రామ పర్యావరణ పరిరక్షణలో నర్సరీల పాత్ర కీలకమని పేర్కొంటూ,మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రతినిధులు, అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రన్నింగ్లో పాల్గొన్న గ్రామీణ వాసి




హైదరాబాదులో అవంతిక తెలంగాణ రన్నింగ్ లో దబ్బెటి రాములు గౌడ్ వయసు 50 లో యువత తో పోటీపడుతూ వయస్సు తేడా లేకుండా తెలంగాణ రన్నింగ్ లో పాల్గొని (21ఎఎ) ష్ఘుశ్రీట ఝితీష్ప్రశీఅ ‾అఎవ 2-08 నిమిషములలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది తెలంగాణ సెక్రటేరియట్ ట్యాంక్ బండు నెక్లెస్ రోడ్ లుంబిని పార్క్ ప్రాంతాల మీదుగా విజయవంతంగా రెండు రౌండ్లు వేసి ఖ్యాతినీ చాటుకున్నటువంటి రాములు గౌడ్ గారిని పలువురు నాయకులు ప్రశంసించారు యుక్త వయసులో ఉన్నటువంటి యువతీ యువకులు అందరూ క్రీడలకు సమయాన్ని కేటాయించి ఆరోగ్యంగా ఉండాలని చెడ్డ అలవాట్లకు బానిస కావద్దని యువతకు రాములు గౌడ్ గారు పిలుపునివ్వడం జరిగింది

## ఉద్యోగ సృష్టికర్తను సన్మానించిన – చిప్పలపల్లి




"వేలాది మంది జీవితాల్లో ఉద్యోగ వెలుగులు నింపి...
పేద కుటుంబాల ఆకలి తీరుస్తూ, కష్టాల్లో అండగా నిలిచిన మానవతా మూర్తి..."
మెటాసన్ కంపెనీ అధినేత, నిరుద్యోగుల పాలిట కల్పవృక్షం గౌరవ శ్రీ మంద శ్రీనివాస్ గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా ఆత్మీయ సన్మానం చేసిన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, యువ నాయకుడు చిప్పలపల్లి యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ ఆర్.ఎన్.ఆర్., బల్గూరి సాగర్, చిప్పలపల్లి రాకేష్ తదితరులు.

## సివిల్ డ్రెస్సులో వెళ్లి హైదరాబాద్ పబ్ గుట్టురట్టు చేసిన మహిళా డీసీపీ!



హైదరాబాద్ నగరంలోని ఒక ప్రముఖ పబ్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతో ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిణి నేరుగా రంగంలోకి దిగారు. సివిల్ డ్రెస్సులో వెళ్లి ఆకస్మిక దాడి నిర్వహించి, అక్కడ గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యభిచార దందాతో పాటు పలు అక్రమాలను బట్టబయలు చేశారు. ఈ ఘటన కూకట్పల్లి ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కూకట్పల్లి డీసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న 2018 బ్యాచ్ ఐపీఎస్ అధికారిణి రితి రాజ్, స్థానిక 'కింగ్స్ అండ్ క్వీన్స్' (క్లబ్ మస్తీ) పబ్పై ప్రత్యేక నిఘా పెట్టారు. పబ్లో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో, ఆమె మొదట స్వయంగా మారువేషంలో వెళ్లి అక్కడి పరిస్థితులను నిర్ధారించుకున్నారు. అనంతరం పోలీసు బృందంతో కలిసి మెరుపు దాడి చేశారు. వివిధ మీడియా కథనాల ప్రకారం, కస్టమర్లను ఆకర్షించడం కోసం పబ్ యాజమాన్యం యువతులను పావులుగా వాడుకుంటూ వ్యభిచారాన్ని ప్రోత్సహిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. యువకులతో సదరు మహిళలు పరిచయాలు పెంచుకుని, వారితో చాటింగ్ చేస్తూ పబ్ కు రప్పించడం ఈ ప్లాన్ లో భాగం. వారి ద్వారా కస్టమర్ల నుంచి భారీగా బిల్లులు వసూలు చేస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడిలో నలుగురు మహిళలు, ఐదుగురు పురుషులు సహా మొత్తం తొమ్మిది మంది పబ్ సిబ్బందిని అదుపులోకి తీసుకుని, కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ తనిఖీల్లో మరిన్ని నిబంధనలు ఉల్లంఘనలు కూడా వెలుగుచూశాయి. పబ్లోకి మైనర్లను అనుమతించడం, నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా మద్యం, ఆహారం సరఫరా చేయడం, పోలీసుల నుంచి అవసరమైన నిరభ్యంతర పత్రం లేకపోవడం వంటి అక్రమాలను గుర్తించారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పీటా చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సదరు పబ్పై 2025లో కూడా గతంలో పలు కేసులు నమోదైనట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి.

## కొడిచెర్ల గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో గ్రామసభ


### : భద్రత, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 8:-
కొడిచెర్ల, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడిచెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ విజయవంతంగా నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ సమావేశం జరిగింది. షాద్నగర్ జోన్ డీసీపీ సి. సిరీష రాఘవేంద్ర, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితో పాటు సెక్టార్ ఎస్ఐ, విలేజ్ పోలీస్ ఆఫీసర్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా భద్రత, మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ, నేర నియంత్రణకు సీసీ కెమెరాల ప్రాధాన్యతను పోలీసు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, కొత్తూరు డిప్యూటీ తహసీల్దార్తో పాటు పలు శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొన్నారు. సుమారు 150 మందికి పైగా గ్రామస్తులు హాజరై అధికారులతో ముఖాముఖి మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణ, సురక్షిత రహదారి నియమాల అమలు, సైబర్ మోసాలను వెంటనే ఫిర్యాదు చేయడం, మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు పోలీసులతో సహకరించాలని అధికారులు గ్రామస్తులకు పిలుపునిచ్చారు. చివరగా, గ్రామ భద్రత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ వంతు సహకారం అందించాలని కోరుతూ సభ ముగిసింది.

## ప్రజాసేవలో ప్రతిభకు గుర్తింపు.. ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డికి ఘన సన్మానం

### పోలీసు అధికారిని సత్కరించిన ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు నేతలు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 8:-
ఇబ్రహీంపట్నం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో విశేష ప్రతిభ కనబరిచి "ఉత్తమ సేవ" పురస్కారాన్ని అందుకున్న ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్ది మహేందర్ రెడ్డిని పలువురు సామాజిక, రాజకీయ పాత్రికేయ రంగాల ప్రతినిధులు ఘనంగా అభినందించారు. ఆయన సాధించిన ఈ గుర్తింపు పోలీసు శాఖకు గర్వకారణమని పేర్కొంటూ ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ మునీర్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ుఖఔజీ (ు.143)నియోజకవర్గ అధ్యక్షుడు సూరమోని సత్యనారాయణ, జిల్లా నాయకులు చెరుకూరి మహేందర్, వట్టపల్లి ప్రకాష్ శర్మతో పాటు ఇతర ప్రముఖులు మహేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. వక్తలు మాట్లాడుతూ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు బాధ్యతాయుతమైన విధి నిర్వహణ ద్వారా మహేందర్ రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. విధి పట్ల అంకితభావం, ప్రజలతో సాన్నిహిత్యం, సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవ కారణంగానే ఆయనకు ఈ గౌరవం దక్కిందన్నారు. సన్మానానికి స్పందించిన మహేందర్ రెడ్డి, తనపై చూపిన ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సహకారం, ఉన్నతాధికారుల మార్గదర్శకత్వం మరియు సహచర సిబ్బంది సమిష్టి కృషి వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా మరింత బాధ్యతతో సేవలు అందిస్తానని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు మరియు అభిమానులు పాల్గొని సీఐ మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆ భూమి ఎవరిది..? జవాబు చెప్పలేని జి హెచ్ ఎం సి అధికారులు

### బొంగులూరులో విలువైన స్థలంపై పెరుగుతున్న అనుమానాలు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 8:-
రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం, బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని విలువైన భూభాగం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీస్తోంది. భూమి యాజమాన్యంపై స్పష్టత లేకపోవడం, అదే సమయంలో ఆ ప్రాంతాన్ని కొన్ని ప్రైవేట్ సంస్థలు తమ అవసరాలకు వినియోగిస్తున్నాయనే ఆరోపణలు రావడంతో ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, సంబంధిత స్థలంలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు రాకపోకల కోసం మార్గాన్ని ఏర్పాటు చేసుకుని ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఆ ప్రాంతంలో వ్యాపార కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వినియోగానికి సంబంధించి అధికారిక అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టత లేకపోవడం మరిన్ని ప్రశ్నలకు తావిస్తోంది. ఈ అంశంపై స్థానికులు పలుమార్లు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెబుతున్నారు. అయితే భూమి ఏ శాఖకు చెందిందనే అంశంపైనే స్పష్టమైన సమాధానం రాకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సంబంధిత రికార్డులు పరిశీలించిన తర్వాత మాత్రమే పూర్తి వివరాలు వెల్లడించగలమని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. విలువైన భూముల విషయంలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం లోపిస్తే భవిష్యత్తులో పెద్ద ఎత్తున వివాదాలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యత కలిగిన శాఖలు వెంటనే స్పందించి భూమి హోదా, యాజమాన్యం, వినియోగ హక్కులపై పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.
మరోవైపు, భూమి రికార్డులపై స్పష్టత లేకపోవడాన్ని కొందరు తీవ్రంగా తప్పుబడుతున్నారు. కోట్ల రూపాయల విలువ చేసే స్థలాల విషయంలో అధికార యంత్రాంగం వద్ద పూర్తి సమాచారం లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొంటున్నారు. సంబంధిత భూభాగంపై సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని, అవసరమైతే ఆక్రమణలపై ప్రత్యేక విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం బొంగులూరులో ఈ భూమి వ్యవహారం హాట్ టాపిక్గా మారగా, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

## జూన్ 9న ఎంఎంసీ కార్యాలయం ముట్టడి.. కార్మిక హక్కుల కోసం భారీ నిరసనకు పిలుపు

### కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం పోరాటం

### కార్మికులంతా ధర్నాకు తరలిరావాలి: ఆలేటి ఎల్లయ్య



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 8:-
మల్కాజ్గిరి: మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కార్యాలయం ఎదుట జూన్ 9న నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆలేటి ఎల్లయ్య పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన, జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం, అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు. సాధారణ కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం, సూపర్వైజర్లకు రూ.30 వేల జీతం అమలు చేయాలని డిమాండ్ చేశారు.
అదేవిధంగా ఉద్యోగ విరమణ అనంతరం కార్మికులకు రూ.10 లక్షల పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని, సూపర్వైజర్లకు నెలకు రూ.3 వేల పెట్రోల్ భత్యం అందించాలని కోరారు. వారాంతపు సెలవులు, ప్రభుత్వ పండుగ సెలవులు కూడా కార్మికులకు వర్తింపజేయాలని అన్నారు.
విధి నిర్వహణలో ఉన్న సమయంలో కార్మికుడు మరణించిన పక్షంలో కుటుంబ సభ్యులకు వెంటనే రూ.30 వేల అంత్యక్రియల సహాయం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నాగోల్ సర్కిల్లో కొంతమంది కార్మికులకు పెండింగ్లో ఉన్న ఫిబ్రవరి నెల జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని పలుమార్లు సూచించినప్పటికీ, స్థానిక అధికారులు ఆ ఆదేశాలను సమర్థంగా అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. కార్మికుల సమస్యలపై ఎంఎంసీ కమిషనర్కు వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.
కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమంలో ప్రతి కార్మికుడు పాల్గొని ఐక్యతను చాటాలని ఆలేటి ఎల్లయ్య విజ్ఞప్తి చేశారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
09 మంగళవారం జూన్ 2026

# ప్రజల భాగస్వామ్యంతో విజయవంతమైన 99 రోజుల కార్యాచరణ సమావేశం

## 17 వార్డు అభివృద్ధే లక్ష్యం.. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం

## ఇబ్రహీంపట్నం వార్డులో ప్రజా ప్రణాళిక సమావేశం విజయవంతం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 8:-
రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో నిర్వహించిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం ప్రజల విశేష స్పందనతో విజయవంతంగా సాగింది. వార్డు కౌన్సిలర్ మడుపు లక్ష్మమ్మ గోపాల్ మార్గదర్శకత్వంలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మడుపు శివ సాయి కిరణ్ (ఎస్కేఆర్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి వార్డుకు చెందిన మహిళలు, యువత, వృద్ధులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రాంతానికి సంబంధించిన సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో స్థానిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు వర్షాకాలంలో సాధారణంగా వ్యాపించే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత, తాగునీటి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మురుగునీటి కాలువల సమస్యలు, డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, రహదారుల మరమ్మతులు తదితర అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రజలు ప్రస్తావించిన ప్రతి సమస్యను నమోదు చేసి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వార్డు ప్రతినిధులు హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా వార్డు అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని కౌన్సిలర్ మడుపు లక్ష్మమ్మ గోపాల్ తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక



సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలి



కేజీబీవీ లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులైన వంట మనుషులు, అటెండర్, అకౌంటెంట్ ,స్కావెంజర్ వాచ్మెన్, ఏఎన్ఎం తదితర కేడర్ల కు గత ఎనిమిదేళ్లుగా వేతనాలు పెరుగుదల లేకపోవడం, ఉద్యోగ భద్రత లేక, తీవ్ర పని భారంతో పనిచేస్తున్నారని ఏపీ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ వి వి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమావేశం జరిగింది. కేజీబీవీ లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న నాన్ టీచింగ్ స్టాఫ్ కు కనీస వేతనాలు లేకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో పనిచేయాల్సి వస్తుందని అన్నారు. సెలవులు సక్రమంగా అమలు కావడం లేదని, అనారోగ్యం ఉన్న దిక్కు దిక్కుతోచని పరిస్థితుల్లో డ్యూటీలు చేయాల్సి వస్తుందని ఉద్యోగులు బాధలు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తానన్న హామీ నేటికీ అమలు కాకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేజీబీవీ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్రి లక్ష్మి, దేవర దేవుడమ్మ , గొల్ల విజయ, వరలక్ష్మి ,దేవి, జి ఈశ్వరి తదితరులు మాట్లాడారు.

# అర్హత లేనివారికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన డీఈఓ ను సస్పెండ్ చేయాలి.

## ఇన్చార్జి కలెక్టర్ సంజన సింహకు విద్యార్థి,యువజన, ప్రజా సంఘాల నాయకుల వినతి.

నరసరావుపేట జూన్ 8 .. విద్యాశాఖాధికారికార్యాలయంలో( సమగ్ర శిక్ష) ఖాళీగా ఉన్న జిసిడిఓ, ఏఎల్ఎస్ సిఓ , పోస్టులు డిప్యూటేషన్ పై భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. సదరు పోస్టులకు సంబందించి మెరిట్ లిస్టులు మే1వ తేదీన సిద్ధమైనప్పటికీ డిఇఓ నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది ఒత్తిడితో అర్హత లేని అభ్యర్థులకు అదనపు మార్కులు కలపాలనే ఉద్దేశ్యంతో మెరిట్ లిస్టులను కలెక్టర్ కార్యాలయానికి పంపకుండా ఆపేశారు. 10 రోజుల జాప్యం తరువాత డిఇఓ తను నిర్ణయించుకున్న అభ్యర్థులకు అర్హత లేకున్నా... కమిటీపై ఒత్తిడి తెచ్చి అదనపు మార్కులు కలపడం జరిగిందని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంజన సింహ విద్యార్థి, యువజన ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. డిఆర్పి( డిస్టిక్ రిసోర్స్ పర్సన్) ట్రైనింగ్ ఇచ్చిన అభ్యర్థులకు మాత్రమే అదనపు మార్కులు కలపాలి. కానీ డిఇఓ తను ఎంచుకున్న అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చినట్టు సర్టిఫికెట్ లేకున్నా.. ట్రైనింగ్ తీసుకున్నారు అనే నెపంతో అదనపు మార్కులను కలిపి లిస్టులను కలెక్టర్ కార్యాలయానికి పంపారు. అదనపు మార్కులు కలిపినప్పటికీ ఆ అభ్యర్థులు మెరిట్ లిస్టులో వెనకబడే ఉండడంతో మెరిట్ లిస్టులో మొదటి స్థానంలో ఉన్న అభ్యర్థులకు కాకుండా రెండవ స్థానంలో ఉన్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలో ఎక్కువ మార్కులు వేసి పోస్టులు భర్తీ చేయాలని దురాలోచనతో డిఇఓ వ్యవహరించారని,15 మార్కుల ఇంటర్వ్యూలో కలెక్టర్ తో పాటు డీఇఓ, ఏపీసీ, డైట్ కళాశాల ప్రధానోపాధ్యాయులు సభ్యులుగా ఉండాలి. అయితే డిఇఓ... డైట్ కళాశాల ప్రధానోపాధ్యాయులు కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కావున డిఇఓ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ జరిగితే పారదర్శకంగా జరిగే అవకాశం లేదు. కనుక నిబంధనలను ఉల్లంఘించిన డిఈఓపై



చర్యలు తీసుకుని ఇంటర్వ్యూ కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగేటట్లుగా చూసి మెరిట్ ఉన్న వారికి న్యాయం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి,యువజన, ప్రజా సంఘాల నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు, నల్లపాటి రామారావు ఆంజనేయ రాజు, గోదా జాన్ పాల్ కోట సాయి, మహంకాళి సుబ్బారావు మేకపోతుల నాగేశ్వరరావు బి. శ్రీను నాయక్, బి.రాంబాబు నాయక్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను రద్దు చేయాలి.




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు( డబల్ ఇంజన్ సర్కార్ ) పెంచిన గ్యాస్ రూ.29/- లు అలాగే పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే రద్దు చేయాలని, మన రాష్ట్రంలోని కృష్ణ గోదావరి నదులలో లభ్యమవుతున్న గ్యాస్ లో మన రాష్ట్రానికి 50% వాటా ఇవ్వాలని కోరుతూ ఈరోజు అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ జీవీఎంసీ కార్యాలయం వద్ద సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో గ్యాస్ బండను మోస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం మూలిగే నక్క పై తాటికాయ పడ్డ చందంగా సామాన్య ప్రజలపై గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గం అన్నారు. అంతర్జాతీయంగా ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధాన్ని సాకుగా చూపి చమురు ధరలను విపరీతంగా పెంచిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్ డీజిల్ పై ఎనిమిది రూపాయలు భారం వేసింది అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ పై సుమారు 1300 రూపాయలు బారాలు మోపింది అన్నారు. తాజాగా ఎల్పీజీ గ్యాస్ రూ.29/- లు పెంచి ప్రజల నడ్డి విరిచారు. మరోపక్క విమానాలు వినియోగించే ఇంధనంపై ధరలు తగ్గించారన్నారు. సుమారు పదివేల కోట్ల రూపాయలు మోడీ ప్రభుత్వం విమానయాన సంస్థలకు చమురు ధరలపై సబ్సిడీ ఇచ్చిందన్నారు. మోడీ గారు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే GDP పెంచుతామని ప్రకటించారు. జిడిపి అంటే గ్యాస్, డీజిల్, పెట్రోల్ అని అప్పుడు అర్థం కాలేదన్నారు. పొదుపు చర్యలు చేపట్టండి విదేశీ ప్రయాణాలు మానేయండి పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ను వాడండి అని చెబుతున్న మోడీ, చంద్రబాబులు విదేశీ పర్యటనలో చార్టెడ్ ఫ్లైట్లు, హెలికాప్టర్లు వాడుతున్నారన్నారు. బయటికి మాత్రం సైకిల్ తొక్కుతూ ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రజలు కనీస వేతనాలు అమలు చేయకపోవడం వలన పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలతో సతమతమవుతూ ఒక పూట తిని మరో పూట తినకుండా పస్తులు వుంటున్నారన్నారు. మరోపక్క మన ఆంధ్ర రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదులలో లభ్యమవుతున్న గ్యాస్ నిక్షేపాలను రిలయన్స్ కంపెనీ గుజరాత్, మహారాష్ట్రలకు తరలించుకు పోతుందన్నారు. మన రాష్ట్రంలో లభ్యమయ్యాయి గ్యాస్ లో 50% మన రాష్ట్ర అవసరాలకే వినియోగించాలన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరిగితే ప్రజల వినియోగించే ఆహార ధాన్యాలు నిత్యవసర వస్తువులు తోపాటు అన్ని వస్తువుల ధరలు పెరిగి ప్రజల మీద మోయలేని భారం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, ఆర్. శంకరరావు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఆర్. రాము, వి.వి. శ్రీనివాసరావు,జి. దేముడు నాయుడు, ఎం.రాజేష్, కాళ్ళ తెల్లయ్యబాబు, కె. సుభాషిణి, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా జీవో పై హైకోర్టులో వాదనలు

## -ప్రభుత్వ సంజాయిషీ కోరిన కోర్టు

హైదరాబాద్, ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ జూన్ 08:
రాష్ట్ర, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ లకు సంబంధించిన జీవో ఆర్టీ 229 పై దాఖలైన పిటిషన్ పై సోమవారం తెలంగాణ హైకోర్టు లో వాదనలు జరిగాయి. రాష్ట్ర, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలలో నాలుగు జర్నలిస్టు యూనియన్ లకు బదులు కేవలం మూడు యూనియన్ లకే ప్రాతినిధ్యం ఇచ్చి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కు ప్రాతినిధ్యం ఇవ్వకుండా జీవో 229 ని అమలు చేయడాన్ని సవాల్ చేస్తూ, ఈ జీవోను రద్దు చేయాలని ఏవీఎన్ టీవీ కరస్పాండెంట్ నంబి పర్వతాలు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ విచారణకు వచ్చింది. కేసు స్వీకరించిన జస్టిస్ అపరేష్ కుమార్, జస్టిస్ మొహినుద్దీన్ లతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది, ప్రభుత్వ తరపు న్యాయవాదుల మధ్య వాదలు జరిగాయి. మీడియా అక్రెడిటేషన్ కార్డుల



జారీ కోసం ఏర్పాటైన జీవో 252 నిబంధనల ప్రకారం అక్రెడిటేషన్ కమిటీలో నాలుగు యూనియన్ లను తీసుకోవాల్సి ఉండగా,అట్టి నిబంధనలను తుంగలో తొక్కి కేవలం మూడు యూనియన్ లతోనే కమిటీ ఏర్పాటు చేసి అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది రఘు వాదనలు వినిపిస్తూ, జీవో 229 ని రద్దు చేయాలని కోర్టును కోరారు. ఈ వాదనలు విన్న



జస్టిస్ అపరేష్ కుమార్, జస్టిస్ మొహినుద్దీన్స్ లు ప్రభుత్వ తరపు ప్రత్యేక న్యాయవాదిని సంజాయిషీ అడిగారు. ఈ రిట్ పిటిషన్ కు సంబంధించిన ఫైల్ తనకు అందలేదని ప్రభుత్వ తరపు న్యాయవాది వాదించగా, పిటిషన్ కాపీలు జీపీకి ఇవ్వకుండా కోర్టులో కేసు నెంబర్ నమోదు కావడం అసాధ్యమని పిటిషనర్ న్యాయవాది వాదించారు. ఈ వాదనలు విన్న కోర్టు కేసును వాయిదా వేసింది.

# జీవీఎంసీ కార్మికుల ఐదో రోజు ధర్నా

జివిఎంసి మున్సిపల్ కార్మికులు ఐదువ రోజున ఆదివారం ధర్నా చేసి నిరసనను కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కె. లోకనాథం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చేస్తూన్న పోరాటానికి సంఘీభావం తేలుపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లిలో మున్సిపాల్టీ ఉన్నప్పటి నుంచి కార్మికులు కుటుంబాలుకు వారచలకు ఉపాధి అవకాశాలు కల్లించడం జరుగుతుందని, దానిని అమలు చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న పారిశుధ్య కార్మికుల పోష్టులను వేంటనే భర్తి చేయాలని డిమాండ్ చేసారు. స్వచ్ఛభారత్ పేరుతో పర్యావరణ పరిరక్షిస్తున్నమని చెప్తున్నా ప్రభుత్వం ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం సరికాదన్నారు. జీవీఎంసీలో కార్మికులను నియమించకుండా స్వచ్ఛభారత్ ఏ విధంగా సాధ్యమని ప్రశ్నించారు. ఇద్దరు చేయవలసిన కార్మికుల పని ఒకరు చేస్తున్నారని ఈ



పనిపారని తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో పూర్తిస్థాయిలో సమ్మెకు సిద్ధమవుతామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులందరికీ న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్, మండల కన్వీనర్ కాళ్ళ తేలయ్యబాబు, కణతాల త్రినాథ్, వై ఎసురాజు, పి.పోలరావు, ఎస్. నూకరాజు, ఎన్.అజయ్, దేవి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# యాదవ విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు




అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘశీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఈ విద్యా సంవత్సరశీ 2026 లో 10వ తరగతి, ఇంటర్ పరీక్షల లో మెరిట్ సాధించిన యాదవ విద్యార్థిని, విద్యార్థులకు మెరిట్ ప్రోత్సాహకాలు ఇవ్వటం జరుగుతుంది అని జిల్లా యాదవ సంక్షేమ సంఘశీ అధ్యక్షులు భరణికాన బాబురావు యాదవ్ తెలిపారు.ఇందుకు సంబందించిన ప్రెస్ నోట్ ను పత్రికలకు విడుదల చేసారు. ఈ సంవత్సరశీ 260 మంది విద్యార్థులు పురస్కారాలకు ఎంపికయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణ, ఎంపీ సిఎం రమేష్,గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, వైసీపీ సమన్వయ కర్త మనసాల భరత్, యాదవ సంఘము జాతీయ నాయుకులు భరణికాన రామారావు తదితరులు విచ్చే యుచున్నారు అని తెలిపారు. అనకాపల్లి జిల్లా యాదవ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ లో అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘశీ నాయుకులు భరణికాన నరసింహమూర్తి, సబ్బి శ్రీనివాసరావు,కరక సోమునాయుడు, పంచదార్ల సూరిబాబు, బంధం వెంకటరమణ, మొల్లి ప్రసాద్ వియ్యపు సింహాచలం, మొల్లి నాగు,పంచదార్ల కన్నారావు, కారుకుండి కన్నా తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER · తెలుగు దిన పత్రిక · hyderabadestate.co.in



# అలాంటి పాత్రలకు మమ్మల్ని ఎందుకు నిందిస్తారు?

## : డింపుల్ హయతి ఆవేదన



టాలీవుడ్ నటి డింపుల్ హయతి సినీ పరిశ్రమలో హీరోయిన్లకు ఇస్తున్న పాత్రలపై, వారిని నిందించే ధోరణిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బలహీనమైన పాత్రలు చేసినందుకు నటీమణులను నిందించడం సరికాదని, అసలు తప్పు అలాంటి పాత్రలే అమ్ముడవుతాయని నమ్మే వ్యవస్థది, దర్శకనిర్మాతలదని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. 'పెద్ది'లో జాన్వీ కపూర్ వంటి స్టార్ హీరోయిన్ కు ఇచ్చిన పాత్రపై తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో డింపుల్ హయతి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "ఈ రోజు మనం నటీమణుల పాత్రలు ఎలా రాస్తున్నారు అనే దాని గురించి మాట్లాడుకుంటున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఒక పాత్ర చేసిన తర్వాత వెంటనే ఆ నటిని నిందించే ధోరణి కనిపిస్తోంది. కానీ, దయచేసి నటిని నిందించకండి. వ్యవస్థను, మేకర్స్‌ను నిందించండి. ఎందుకంటే, ఏది అమ్ముడుపోతుందని వారు నమ్ముతారో, అలాంటి పాత్రలనే సృష్టిస్తారు. మేము నటీనటులుగా, మాకు లభించిన అవకాశాల పరిధిలోనే పనిచేస్తాం. వాటితోనే పెద్ద సినిమాలు చేసి, ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ఆశిస్తాం. ఒకవేళ పాత్రలు బలంగా లేకపోతే, ఆ బాధ్యత ఆ పాత్రను పోషించిన నటిపై కాకుండా, ఆ కథను రాసిన రచయితలు, తీసిన దర్శకులపైనే ఎక్కువగా ఉంటుంది.

దురదృష్టవశాత్తు, మేము పోషించే పాత్రల వల్ల మమ్మల్ని ఒక మూసలో బంధించేస్తున్నారు. మా పూర్తి నటనను ప్రదర్శించే అవకాశం ఇవ్వకుండానే ఒక ఇమేజ్‌ను కట్టబెడుతున్నారు. అదే హీరో సెంట్రిక్ కథల విషయానికొస్తే, వారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మనం ఏది చూస్తామో దాన్నే నమ్ముతాం. కానీ, సినిమా నిర్మాణం వెనుక ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఇది ఒక్కరి చేతిలో ఉండే నిర్ణయం కాదు. అయితే, మనందరం కలిసి ఏకగ్రీవంగా ఒక విషయాన్ని చెప్పగలం. మనం ఇంకా మంచి అనుభవాలకు, మెరుగైన చిత్ర నిర్మాణానికి అర్హులం. దాని కోసం అందరం కలిసి నిలబడాలి" అంటూ ట్వీట్ చేశారు.

# 'ఇది నీకోసమే నాన్నా'..

## రామ్ చరణ్‌ను ఫిదా చేసిన కూతురి వీడియో!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించింది. ఈ నేపథ్యంలో, ఆయనకు తన కుటుంబం నుంచి ఒక మధురమైన కానుక లభించింది. చరణ్ కుమార్తె క్లీంకార తన తండ్రి కోసం పంపిన వీడియో సందేశం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో అందరినీ అలరిస్తోంది. రామ్ చరణ్ భార్య ఉపాసన ఈ ఆసక్తికర వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఆ వీడియోలో క్లీంకార కెమెరా వైపు చూస్తూ, "ఇది నీ కోసమే నాన్నా, లవ్ యూ సో మచ్" అంటూ ముద్దులొలికేలా పలికిన మాటలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. అనంతరం వారి ఇంటి సిబ్బంది సైతం 'పెద్ది' చిత్రంలోని 'చికిరి చికిరి' పాటకు ఎంతో ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. "పెద్ది.. మేం నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాం. మా అందరి తరఫున నీకు ఈ చిన్న బహుమతి. కంగ్రాట్స్ రామ్ చరణ్" అంటూ ఉపాసన ఈ పోస్ట్‌కు క్యాప్షన్ ఇచ్చారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ స్పోర్ట్స్ డ్రామా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రం తొలిరోజే ప్రపంచవ్యాప్తంగా రూ. 135 కోట్లకు పైగా వసూళ్లను సాధించడమే కాకుండా, కేవలం రెండు రోజుల్లోనే రూ.180 కోట్ల మార్కును అధిగమించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. 'ఆర్ఆర్ఆర్' చిత్రం తర్వాత రామ్ చరణ్ కెరీర్‌లోనే ఇది అతిపెద్ద ఓపెనింగ్‌లలో ఒకటిగా నిలిచింది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూర్చారు.

# చరణ్ నటన మాస్టర్‌క్లాస్.. నన్ను ఇన్‌స్పైర్ చేశావ్ అన్నా

## : 'పెద్ది'పై వరుణ్ తేజ్ ఎమోషనల్ రివ్యూ



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుని విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సినిమాపై సినీ ప్రముఖుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఈ చిత్రంపై మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. చిత్ర బృందాన్ని అభినందిస్తూ, ముఖ్యంగా తన సోదరుడు రామ్ చరణ్ నటనపై ఆయన చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. కొన్ని సినిమాలు మాత్రమే మనసును బలంగా తాకుతాయని, 'పెద్ది' తనను మానసికంగా ఎంతో కదిలించిందని వరుణ్ తేజ్ తన పోస్టులో పేర్కొన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎన్నిసార్లు కిందపడినా తిరిగి నిలబడాలనే స్ఫూర్తిదాయకమైన సందేశం ఈ సినిమాలో తనకు బాగా నచ్చిందని వివరించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా ఒక బలమైన కథను ఎంతో నమ్మకంతో, అద్భుతమైన ప్రతిభతో తెరకెక్కించారని ప్రశంసించారు. అంతేకాకుండా, సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ తమ పాత్రలకు ప్రాణం పోశారని కొనియాడారు. ముఖ్యంగా సీనియర్ నటుడు జగపతిబాబు, కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ (శివన్న) నటన అద్భుతంగా ఉందని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక, తన అన్న రామ్ చరణ్ నటన గురించి వరుణ్ తేజ్ భావోద్వేగభరితంగా స్పందించారు.ం

"చరణ్ అన్నా, నీ నటన చూశాక నాకు మాటలు రావడం లేదు. 'పెద్ది' పాత్రలోకి నువ్వు పరకాయ ప్రవేశం చేసిన తీరు అమోఘం. ఆ పాత్రను సజీవంగా మలిచి, ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేయడం నిజంగా ఒక మాస్టర్‌క్లాస్" అని వరుణ్ కొనియాడారు. ఒక నటుడిగా తనను చరణ్ మరోసారి ఎంతగానో ఇన్‌స్పైర్ చేశాడని, అందుకు ధన్యవాదాలని చెబుతూ ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం 'పెద్ది' చిత్రంపై, రామ్ చరణ్ నటనపై వరుణ్ తేజ్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అన్నయ్య సినిమా విజయంపై తమ్ముడి స్పందన మెగా అభిమానులను ఆకట్టుకుంటోంది.

# 80 కేజీల డెడ్‌లిఫ్ట్ ఎత్తడంతో గాయమైంది...

## ఆ సమయంలో మంచానికే పరిమితమయ్యాను: రకుల్ ప్రీత్ సింగ్



ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ తాను గతంలో ఎదుర్కొన్న తీవ్రమైన ఆరోగ్య సమస్య గురించి తాజాగా స్పందించారు. జిమ్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో 80 కిలోల డెడ్‌లిఫ్ట్‌ను ఎటువంటి సేఫ్టీ బెల్ట్ లేకుండా ప్రయత్నించడం వల్ల స్లిప్ డిస్క్ బారినపడ్డానని, ఆ గాయం కారణంగా సుమారు 40 రోజుల పాటు మంచానికే పరిమితం కావాల్సి వచ్చిందని ఆమె తెలిపారు. నేహా ధూపియా, అంగద్ బేడీలు నిర్వహిస్తున్న 'డబుల్ డేట్' టాక్ షోలో తన భర్త జాకీ భగ్నానీతో కలిసి పాల్గొన్న రకుల్, ఆనాటి చేదు అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. "మీ ట్రైనర్‌లు ఏం చెప్పినా సరే, డెడ్‌లిఫ్ట్ చేయడం అనేది అత్యంత ప్రమాదకరమైన వ్యాయామం. అది కేవలం ఒక ఇగో లిఫ్ట్ మాత్రమే. ఆనాడు నేను చేసిన చిన్న పొరపాటు స్లిప్ డిస్క్‌కు దారితీసింది" అని ఆమె పేర్కొన్నారు. ఆ గాయం కారణంగా కనీసం కదలలేని స్థితికి చేరుకున్నానని, నరాల సంబంధిత సమస్యలు కూడా తలెత్తాయని ఆమె వివరించారు. ఎంతో చురుకుగా ఉండే తాను, రోజువారీ పనుల కోసం కూడా ఇతరులపై ఆధారపడాల్సి రావడం తనను మానసిక వేదనకు గురిచేసిందని రకుల్ తెలిపారు. "ఇది కేవలం శారీరక గాయమే కాదు, నన్ను మానసికంగానూ ఎంతో కృంగదీసింది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఆ క్లిష్ట పరిస్థితుల్లో తన భర్త జాకీ భగ్నానీ తనకు అండగా నిలిచి ఎంతో ధైర్యాన్ని అందించారని ఆమె పేర్కొన్నారు. 2024 ఫిబ్రవరిలో గోవా వేదికగా వివాహం చేసుకున్న ఈ జంట, తమ వైవాహిక బంధానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ఈ షోలో పంచుకున్నారు.

# అదృష్టం అంటే నీదే భయ్యా.. పెద్ది దెబ్బ.. జాక్ పాట్ కొట్టిన బుచ్చిబాబు!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన డైరెక్టర్ బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో వచ్చిన 'పెద్ది' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమా తెచ్చిన భారీ విజయంతో హ్యాపీగా ఉన్న రామ్ చరణ్.. డైరెక్టర్ బుచ్చిబాబుకు మరో క్రేజీ ఆఫర్ ఇచ్చారు. వీరిద్దరి కాంబోలో రెండో సినిమా కూడా రాబోతోందని స్వయంగా బుచ్చిబాబు వెల్లడించారు. ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ గురించిన మరిన్ని ఇంట్రెస్టింగ్ డీటెయిల్స్ ఇప్పుడు చూద్దాం.

'పెద్ది' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్:
సుకుమార్ శిష్యుడైన బుచ్చిబాబు సనా 'ఉప్పెన' తర్వాత దాదాపు ఐదేళ్లు గ్యాప్ తీసుకుని రామ్ చరణ్‌తో 'పెద్ది' అనే భారీ పాన్ ఇండియా సినిమాను తెరకెక్కించారు. ఈ చిత్రం జూన్ 4న విడుదలై థియేటర్లలో కాసుల వర్షం కురిపిస్తోంది. భావోద్వేగాలతో కూడిన కథ, అదిరిపోయే క్లైమాక్స్ ట్విస్టులు, చరణ్ యాక్టింగ్ ప్రేక్షకులకు పూనకాలు తెప్పిస్తున్నాయి. ఈ సినిమాతో బుచ్చిబాబు పాన్ ఇండియా స్థాయిలో తన సత్తా చాటారు.

ఎండల్లో చరణ్ పడ్డ కష్టం:
ఈ సినిమా షూటింగ్ సమయంలో రామ్ చరణ్ ఎండలను కూడా లెక్కచేయకుండా ఎంతో కష్టపడ్డారని బుచ్చిబాబు గుర్తుచేసుకున్నారు. ఒక స్టార్ హీరో అయ్యుండి కూడా కథ కోసం చరణ్ పడిన శ్రమ అంతా ఇప్పుడు సినిమా సాధించిన విజయం చూశాక మర్చిపోయామని అన్నారు. రామ్ చరణ్ కెరీర్‌లోనే ఇది ఒక బిగ్గెస్ట్ మైల్‌స్టోన్ మూవీగా నిలిచిందని చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది.

చరణ్ ఇచ్చిన అదిరిపోయే ప్రామిస్:
పెద్ది' ఇచ్చిన సక్సెస్ జోష్‌లోనే రామ్ చరణ్ ఒక క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. "బుచ్చిబాబు.. నువ్వు కథ రెడీ చెయ్, మనమిద్దరం కలిసి రెండో సినిమా కూడా చేద్దాం" అని చరణ్ ప్రామిస్ చేశారట. ఒక సినిమా సెట్స్‌పై ఉండగానే లేదా హిట్ అయిన వెంటనే అదే దర్శకుడికి చరణ్ వరుసగా మరో అవకాశం ఇవ్వడం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

ఊహకు అందని నెక్స్ట్ స్టోరీ:

రామ్ చరణ్‌తో చేయబోయే తన నెక్స్ట్ ప్రాజెక్ట్ గురించి బుచ్చిబాబు హింట్ ఇస్తూ.. ఆ కథ అసలు ప్రేక్షకుల ఊహకు కూడా అందదని చెప్పారు. థియేటర్లలో బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా బ్లాస్ట్ అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చరణ్ వరుసగా విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తన ఇమేజ్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్తుండటంతో, ఈ అన్-ఎక్స్‌పెక్టెడ్ స్టోరీపై మెగా ఫ్యాన్స్‌లో అప్పుడే క్యూరియాసిటీ పెరిగిపోతోంది.
సుకుమార్ లాంటి గురువు దగ్గర పని నేర్చుకున్న బుచ్చిబాబు, చరణ్‌తో మొదటి సినిమాతోనే మ్యాజిక్ చేశారు. ఇప్పుడు చరణ్ ఇచ్చిన రెండో అవకాశంతో ఈ కాంబోపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'పెద్ది' సంచలనం తర్వాత రాబోయే వీరి రెండో సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో చూడాలి.

# సినిమా ఆలోచన నాదే..

# కానీ క్రెడిట్ అంతా నాగ్ అశ్విన్‌దే!




దర్శక దిగ్గజం సింగీతం శ్రీనివాస రావు జీవిత ప్రయాణాన్ని ఆవిష్కరిస్తూ రూపొందిన సింగ్ గీతం సినిమా రిలీజ్‌కు సిద్ధమవుతున్న వేళ, ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న అసలు శక్తి ఎవరు అనే ప్రశ్నకు స్వయంగా సింగీతం శ్రీనివాసరావే సమాధానం ఇచ్చారు. సినిమా ఆలోచన మొదటి నుంచి తనదేనని చెప్పిన ఆయన, ఆ ఆలోచనను తెరపైకి తీసుకురావడంలో పూర్తి బాధ్యతను డైరెక్టర్ నాగ్ అశ్విన్, వైజయంతీ మూవీస్ భుజాన వేసుకున్నారని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమా విజయానికి లేదా రూపకల్పనకు సంబంధించిన క్రెడిట్ మొత్తం నాగ్ అశ్విన్‌కే చెందుతుందని ఆయన స్పష్టంగా పేర్కొనడం విశేషం.ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడిన సింగీతం శ్రీనివాసరావు ఎమోషన్ తో చేసిన కామెంట్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. సింగ్ గీతం సినిమా ఆలోచన మొదటి నుంచి తనదేనని, కానీ ఈ సినిమాకు సంబంధించిన మొత్తం బాధ్యత నాగ్ అశ్విన్, వైజయంతి మూవీస్ తీసుకున్నారని, నాగ్ అశ్విన్ సినిమా కంటే తనను ఎక్కువగా ప్రేమించే వ్యక్తి అని చెప్పారు. ఎంతో గౌరవంతో, ఎంతో అభిమానంతో తనతో నాగి ఈ సినిమాను చేయించారని, ఈ సినిమా మొత్తం నాగ్ అశ్విన్ క్రెడిటే అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు నాగ్ అశ్విన్‌పై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించాయి.నిజానికి నాగ్ అశ్విన్‌కు సింగీతం శ్రీనివాసరావు అంటే ప్రత్యేకమైన అభిమానం ఉందన్న విషయం ఇండస్ట్రీలో చాలా మందికి తెలుసు. తన సినీ ప్రయాణంలో సింగీతం ప్రభావం ఎంత ఉందో నాగ్ అశ్విన్ గతంలో కూడా పలుమార్లు చెప్పుకొచ్చారు. అయితే ఆ అభిమానం కేవలం మాటల్లోనే కాదు, ఆయన ప్రవర్తనలో కూడా కనిపిస్తుందని తాజాగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ మరోసారి నిరూపించింది. వేదికపై సింగీతం ప్రసంగిస్తున్న సమయంలో ఆయనకు ఏమైనా అవసరమేమో అన్న ఆలోచనతో నాగ్ అశ్విన్ స్టేజ్‌పైకి వెళ్లి మంచి నీళ్లు తాగమని సూచించడం అక్కడున్న వారందరి దృష్టిని ఆకర్షించింది. అది పెద్ద సంఘటన కాకపోయినా, ఒక గురువు పట్ల ఆయనకు ఉన్న గౌరవం, ప్రేమ, శ్రద్ధను స్పష్టంగా చూపించింది.సినిమా నిర్మాణంలో ఆర్థిక బాధ్యతలు తీసుకోవడం ఒక విషయం అయితే, ఒక వ్యక్తి వారసత్వాన్ని కాపాడుతూ ఆయన కథను సరైన రీతిలో ప్రపంచానికి అందించడం మరో విషయం. సింగ్ గీతం విషయంలో నాగ్ అశ్విన్ ఈ రెండు బాధ్యతలను సమానంగా నిర్వహించినట్లు కనిపిస్తోంది. అందుకే ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడినప్పుడు సింగీతం శ్రీనివాసరావు తన గురించి కాకుండా నాగ్ అశ్విన్ గురించి ఎక్కువగా మాట్లాడటం విశేషం. సింగీతం లాంటి ఒక లెజెండ్ స్వయంగా ఈ సినిమా మొత్తం నాగ్ అశ్విన్ క్రెడిటే అని చెప్పడం చిన్న విషయం కాదు. సింగ్ గీతం తెరపై కనిపించేది సింగీతం కథ అయినా, ఆ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ప్రధాన శక్తిగా నాగ్ అశ్విన్ పేరు నిలిచిపోతుందనే అభిప్రాయం ఇప్పుడు సినీ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

# సంచలన సీక్వెల్ లో కామియోలపై క్లారిటీ!



సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో -జైలర్ 2- ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. తొలి భాగం 700 కోట్లు వసూళ్లు సాధించడంతో -జైలర్ 2- తో ఏకంగా 1000 కోట్లు సాధించి కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించాలని రజనీ అండ్ కో గట్టిగానే ప్లాన్ చేసి బరిలోకి దిగుతుంది. సీక్వెల్ ప్రకటన నాటి నుంచి సినిమాపై అంచనాలు అంతకంతకు రెట్టింపు అవుతున్నాయి. ప్రాజెక్ట్ డిలే అయినా? హైప్ మాత్రం ఎక్కడా తగ్గలేదు. మొదటి భాగం అందించిన భారీ విజయంతో? -జైలర్ 2- ఎలా ఉండబోతుందనే ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది.అయితే సినిమాపై ఉన్న సహజమైన ఆసక్తి క్రమంగా రకరకాల పుకార్ల వల్ల పక్కదారి పడుతోందన్నది అంతే వాస్తవం. ఈ చిత్రంలో కనిపించబోయే అతిథి పాత్రల గురించి సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు సినిమా అసలు క్రేజ్‌ను నీరుగారుస్తున్నాయి. ఇందులో తొలుత నందమూరి బాలకృష్ణ ప్రత్యేక పాత్ర పోషిస్తారని ప్రచారం సాగింది. అటుపై కొన్ని రోజులకు బాలయ్య నటించలేదని ఆ స్థానంలో విజయ్ సేతుపతి పేరు తెరపైకి వచ్చింది. ఇతడితో పాటు పాన్ ఇండియా మార్కెట్ ను దృష్టిలో పెట్టుకుని బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కూడా ఎంట్రీ ఇస్తున్నారని ప్రచారం జరిగింది.మరికొన్ని రోజులకు గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ కూడా సినిమాలో నటిస్తున్నారంటూ జాతీయ స్థాయిలో జోరుగా ఊహాగానాలు సాగాయి. ఇలా అగ్ర తారల ఎంట్రీతో -జైలర్ 2- ఆకాశాన్నంటింది. అయితే ఒక సినిమాలో పెద్ద నటులు అతిథి పాత్రల్లో కనిపించడం అనేది పబ్లిసిటీకి ఎంతగానో తోడ్పడుతుంది. కానీ అదే పనిగా నిత్యం ఒకరి తర్వాత ఒకరి పేర్లు మారుతూ ప్రచారంలోకి రావడం వల్ల ప్రేక్షకులు ఉత్సాహపడటం కంటే అయోమయానికి గురవుతుంటారు. కథకు ఏమాత్రం ప్రాధాన్యం ఉంటుంది? కేవలం నటుల కలయిక కోసమే సినిమా తీస్తున్నారా? అనే సందేహాలు సినీ వర్గాల్లో వ్యక్తమవడానికి మితిమీరిన ప్రచారమే కారణమని చెప్పొచ్చు.తాజాగా ఈ గందరగోళానికి తెరదించుతూ చిత్ర యూనిట్ ఓ కీలక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. సినిమాకు మరో పెద్ద స్టార్ కామియో అవసరం లేదని.. కథాగమనానికి ఆ పాత్రలు ఆటంకం కలిగిస్తాయని భావించిన దర్శకుడు నెల్సన్ ఆ తరహా పాత్రలను ఎలిమినేట్ చేసినట్లు సమాచారం. స్టార్ పవర్‌పై ఆధారపడకుండా.. కథ బలంపైనే ముందుకెళ్లాలని బలంగా నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్యాచ్‌వర్క్ షూటింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. రజనీకాంత్ ఊటీ వెకేషన్ అనంతరం జూన్ 8 లేదా 9 తేదీల్లో తిరిగి షూటింగ్‌లో పాల్గొంటారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం... ప్రజల పక్షం...
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in











## ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఘనంగా

# 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్'








హైదరాబాద్ ఎస్టేట్, జూన్ 7: ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహించిన 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. ఫిట్ ఇండియా ఉద్యమం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో వేలాది మంది పౌరులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, ఫిట్నెస్ ప్రేమికులు మరియు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్, భారత వైమానిక దళం, సీఐఎస్ఎఫ్, ఐటిబిపి, పోలీసు శాఖలు, ఖేలో ఇండియా కేంద్రాలు, క్రీడా అకాడమీలు, విద్యాసంస్థలు, సైక్లింగ్ క్లబ్‌లు, సాఫ్ట్‌వేర్ సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యాయి. ఫిట్నెస్, పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని మరింత పెంపొందించింది.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని విశాఖపట్నం, కర్నూలు, ఏలూరు, హైదరాబాద్, సికింద్రాబాద్, మెద్చల్, ములుగు, బెంగళూరు, మైసూరు, ధారవాడ తదితర ప్రాంతాల్లో భారీ సంఖ్యలో ప్రజలు సైక్లింగ్ ర్యాలీల్లో పాల్గొన్నారు. పరిశుభ్రమైన, హరిత భారత నిర్మాణానికి సైక్లింగ్ ఉత్తమ మార్గమనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరవేశారు.

హైదరాబాద్‌లోని నార్సింగి గచ్చిబౌలిలో గల స్మార్ట్ బైక్ పాయింట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులు, యువత, ఫిట్నెస్ ఔత్సాహికులు ఉత్సాహంగా పాల్గొని సైక్లింగ్ చేశారు. "ఫిట్నెస్ కా డోస్... ఆధా గంటా రోజ్" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ కనీసం అరగంట సమయం శారీరక వ్యాయామానికి కేటాయించాలని పిలుపునిచ్చారు. సైక్లింగ్‌తో పాటు యోగా, జుంబా, తాడు దూకుడు వంటి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, చురుకైన జీవనశైలిని అలవాటు చేయించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.

ఈ సందర్భంగా భారత క్రీడా ప్రాధికార సంస్థ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) హైదరాబాద్ కేంద్రం జిమ్నాస్టిక్స్ ప్రధాన శిక్షకులు మరియు ఇన్‌ఛార్జ్ డాక్టర్ రవీంద్ర కుమార్ పులి మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో సైక్లింగ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామాన్ని భాగం చేసుకుని ఫిట్ ఇండియా ఉద్యమ లక్ష్యాల సాధనకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

వేదిక: స్మార్ట్ బైక్ పాయింట్, నార్సింగి, గచ్చిబౌలి, హైదరాబాద్

## మరో రెండుమూడు రోజుల్లో తెలంగాణలోకి 'నైరుతి'



తీవ్రమైన ఎండలు, పొడి వాతావరణంతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు, రైతులకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. మరికొన్ని రోజుల్లోనే రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నట్లు వాతావరణ శాస్త్రవేత్తలు తాజాగా అంచనా వేశారు. ఈ నెల 10 నుంచి 12 మధ్య ఇవి తెలంగాణను తాకే అవకాశం ఉంది. ఈశాన్య అరేబియా సముద్రం, ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన రెండు తుపాను ఆవర్తనాలు (జఎఝ్రీశీఅఱఛ జఱతీఝబశ్రీఱశీఅం) ఈ రుతుపవనాల కదలికకు సానుకూలంగా మారాయి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు జూన్ 4న కేరళ తీరాన్ని తాకాయి. సాధారణంగా జూన్ 1 నాటికే రావాల్సిన రుతుపవనాలు ఈసారి మూడు రోజులు ఆలస్యంగా ప్రవేశించాయి. ప్రస్తుతం ఇవి తీరప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల గుండా వేగంగా ముందుకు సాగుతున్నాయి. దక్కన్ పీఠభూమిలో ఉన్న తెలంగాణ ప్రస్తుతం ఈ రుతుపవనాల రాక కోసం సిద్ధంగా ఉంది.

వాతావరణ మార్పులు.. వర్ష సూచన రుతుపవనాల ద్రోణి వెంబడి ఏర్పడిన ఈ రెండు తుపాను ఆవర్తనాల వల్ల అరేబియా సముద్రం నుంచి తేమతో కూడిన గాలులు ఈశాన్య దిశగా కదులుతున్నాయి. అదే సమయంలో బంగాళాఖాతంలో ఉన్న ఆవర్తనం చుట్టుపక్కల గాలిని తన వైపునకు లాక్కుంటోంది. ఈ రెండింటి కలయిక వల్ల మధ్య భారతదేశంపై మేఘాలు దట్టంగా కమ్ముకుని వర్షాలు కురిసే అవకాశం ఉంది. 11వ తేదీ నాటికి ఈ వ్యవస్థ మరింత బలపడి, తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (IMD) వెల్లడించింది. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఈ రుతుపవనాల రాక ఖరీఫ్ పంటలకు సిద్ధమవుతున్న రైతులకు ఎంతో ఊరటనివ్వనుంది. అయితే, ఈ ఏడాది 'ఎల్ నినో' (El Niño) ప్రభావం కారణంగా దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ (సుమారు 90 శాతం) వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో నీటి నిర్వహణపై రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి వైద్య శిబిరాలు దోహదం

### కోహినూర్‌లో ఉచిత వైద్య శిబిరం, మెడికల్ స్క్రీనింగ్‌కు విశేష స్పందన






హైదరాబాద్, జూన్ 07: సమాజ ఆరోగ్య పరిరక్షణకు వైద్య అవగాహన, ముందస్తు ఆరోగ్య పరీక్షలు అత్యంత అవసరమని దుంద్ర కుమారస్వామి పేర్కొన్నారు. సిమ్స్ హాస్పిటల్, బ్లిస్‌బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హోప్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఆరో రియాల్టీ కోహినూర్‌లో 12 వైద్య విభాగాలకు చెందిన నిపుణులచే ఉచిత వైద్య శిబిరం, మెడికల్ స్క్రీనింగ్, రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.

ఆరో కోహినూర్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సహకారంతో క్లబ్‌హౌస్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కోహినూర్ కమ్యూనిటీ నుంచి విశేష స్పందన లభించింది. సుమారు వెయ్యికి పైగా కుటుంబాలకు చెందిన సభ్యులు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్య నిపుణుల సూచనలు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి, మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, ప్రముఖ సామాజికవేత్త, జాతీయ నాయకుడు దుంద్ర కుమారస్వామి, కోహినూర్ ఫ్లాట్ ఓనర్స్ సొసైటీ డైరెక్టర్లు నరసింహ, మస్తాన్ రెడ్డి, కిషోర్, కరుమూరి, మిశ్రా, అరుణ్ రెడ్డి, వర్మ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా మాట్లాడుతూ,

"ఇలాంటి కార్యక్రమాలు కేవలం వైద్య శిబిరాలు మాత్రమే కావు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి వేసే బలమైన అడుగులు. ఒక సమాజ అభివృద్ధికి ఆరోగ్యం పునాది.

అందుకే మన పెద్దలు 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంపద, హోదా, విజయాలు, కుటుంబ సంతోషం విలువైనవిగా ఉంటాయి" అని పేర్కొన్నారు. దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ,

వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందుగానే గుర్తించి నివారించడమే ఉత్తమ వైద్యమని అన్నారు.

క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, మెడికల్ స్క్రీనింగ్ నిర్వహించుకోవడం, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి అలవాట్లను పెంపొందించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని సూచించారు. నేటి డిజిటల్ యుగంలో అధిక ఒత్తిడి, ఫాస్ట్‌ఫుడ్ అలవాట్లు, శారీరక శ్రమ తగ్గిపోవడం వంటి కారణాలతో మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాది మంది ప్రజలు జీవనశైలి సంబంధిత వ్యాధులతో బాధపడుతుండగా, వారిలో చాలామందికి తమకు వ్యాధి ఉన్న విషయమే తెలియకపోవడం మరింత ఆందోళనకరమని పేర్కొన్నారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు మాట్లాడుతూ, ఒక వ్యక్తి అనారోగ్యానికి గురైతే మొత్తం కుటుంబం ఆర్థికంగా, మానసికంగా ప్రభావితమవుతుందని తెలిపారు. కుటుంబాన్ని నడిపించే తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, వృద్ధులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, యువత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఆరోగ్యం వ్యక్తిగత అంశం మాత్రమే కాదని, అది కుటుంబం, కమ్యూనిటీ, సమాజం కలిసి మోసే బాధ్యత అని పేర్కొన్నారు.

ఆరోగ్యంపై ఖర్చు చేయడం వ్యయం కాదని, అది భవిష్యత్తుపై పెట్టుబడి అని అన్నారు. ఆరోగ్యవంతమైన కుటుంబాలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాదిగా నిలుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోహినూర్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులతో పాటు కమ్యూనిటీ ప్రతినిధులు, నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.